తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
22 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

### నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సీనియర్ అసిస్టెంట్ కె. భార్గవ్

# సస్పెన్షన్

**నల్గొండ బ్యూరో ( జనంసాక్షి)**

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఐసీయు విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ కే. భార్గవ్ ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేస్తూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి లోని ఐసి యు లో పనిచేసే కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమకు ఏప్రిల్ 2025 నుండి ఇప్పటివరకు జీతాలు రాలేదని ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించడం జరిగిందని, ఈ విషయంపై విచారించగా ఐసీయూలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన ఆల్ఫా స్వయం శక్తి సంఘం కాంట్రాక్టు పీరియడ్ ఈ సంవత్సరం మార్చి 31 తో ముగిసిందని, అయితే 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త ఏజెన్సీకి కేటాయించడం లేదా అదే ఏజెన్సీని రెన్యువల్ చేసే విషయమై సీనియర్ అసిస్టెంట్ కే. భార్గవ జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎలాంటి ఫైల్ ను సమర్పించలేదని తెలిపారు. అందువల్ల అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వహించినందుకుగాను తక్షణమే భార్గవ్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. క్రమశిక్షణ చర్యల ప్రక్రియ పూర్తయ్యే వరకు భార్గవ్ సస్పెన్షన్ లో కొనసాగుతారని, సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా భార్గవ్ కార్య స్థానాన్ని వదిలి వెళ్ళకూడదని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు




## ఊరికెళ్తున్నరా "ఇల్లు జర భద్రం"

### మండల ప్రజలకు పలు సూచనలు సలహాలు

### బోనకల్ ఎస్ఐ వెంకన్న



**బోనకల్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** దసరా సెలవులకు ఊర్లకు ఇతర విహారయాత్రలకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని బోనకల్ సబ్ ఇన్‌స్పెక్టర్ పొదిల. వెంకన్న ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు **మిగతా 2లో**

## ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని 33వ వార్డులోని గణేష్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు.ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు.తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వార్డులోని మహిళలు, చిన్నారులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో మారం పద్మ, కోట సావిత్రి, చల్లా భారతి, విజయ,విమల, సుభాషిని, హిమబిందు, లక్ష్మి, తేజస్విని, పద్మ,మమత, కవిత, లక్ష్మీ,అనూష, పావని, లక్ష్మమ్మ, భద్రమ్మ, స్వాతి,దుర్గ, మంజుల,రమ,రేణుక, స్వప్న, సత్యవతి, సరిత, చంద్రకళ, స్రవంతి, విమలమ్మ, శ్రీదేవి, సూర్యకళ, అనిత, మౌనిక, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కన్నతండ్రికి తల కొరివి పెట్టిన కూతురు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** కన్నతండ్రికి కూతురు తల కొరివి పెట్టిన ఘటన ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామానికి చెందిన అందుగుల శ్రీను (46) సుమారు 20 ఏళ్ల కిత్రం బ్రతుకు తెరువు కోసం కుటుంబ సభ్యులతో వచ్చి కొండమల్లేపల్లి పట్టణంలో నివాసముంటున్నాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు కాగ ఇద్దరివి వివాహమైనవి. ఆకస్మికంగా అందుగుల శ్రీను గుండెపోటుతో మృతి చెందగా అతని చిన్న కుమార్తె సిరి తలకొరివి పెట్టింది. మృతునిది నిరు పేద కుటుంభమని కుటుంబ పెద్ద మృతి చెందడంతో భార్య, కూతురు జీవనం కోసం ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అతని కుటుంబ సభ్యులు, బంధువులు కోరుతున్నారు.

## దీపావళి లోపు బీటీ రహదారి పూర్తి చేయాలి

- రహదారి విస్తరణ పనులు చూసి అసహనం
- తెలంగాణ రాష్ట్ర రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ అశ్వారావుపేటలో పర్యటన



**అశ్వారావుపేట సెప్టెంబర్ 21,(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డి పర్యటించారు. పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మధుసూదన్ రెడ్డి పనులు నత్తనడకన జరుగుతున్నాయని అక్కడక్కడ పూర్తి కాకుండానే డివైడర్ పగిలిపోతున్నాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లన్నీ గుంతలు మయంగా ఉండి దుమ్ము ధూళితో దుర్భరంగా ఉండటంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు ఇలా ఎందుకు వదిలేసారని అధికారులను అడిగారు. రింగ్ రోడ్ లోని రహదారి ఏటవాలుగా ఉందని, అందువల్లనే ఈ కూడలిలో వాహనాలు పడిపోతున్నాయని, వెంటనే ప్లాన్ మార్చి రోడ్డు విస్తరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. డివైడర్ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తయ్యేవరకు రోడ్డు ఇదే విధంగా వదిలేస్తే దుమ్ము ధూళి తో స్థానికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, ముందుగా బి టి రోడ్డు పనులు పూర్తిచేసి తర్వాత మిగతా



పనులు చేసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దీపావళి నాటికి పనులు పూర్తి చేయాలని లేదంటే గుత్తేదారు పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు.

## సీసీ రోడ్డు వెంటనే ఏర్పాటు చేయాలి



**చంద్రుగొండ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** ఇందిరానగర్ కాలనీలోని 7వ వార్డు వాసులు సీసీ రోడ్డు, మెషిన్ భగీరథ నీరు, వీధిలైట్ల సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సమస్యల పరిశీలనలో భాగంగా సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రంగంలోకి దిగారు.వారు తెలిపిన వివరాల ప్రకారం, ఇక్కడి సమస్యలను ఇప్పటికే జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, ఎంపీడీవోలకు రిజిస్టర్ పోస్టు ద్వారా తెలిపినట్లు తెలిపారు. వర్షాలు ఎక్కువగా కురవడం, దోమల మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులకు కారణాలు అవుతున్నాయని తెలిపారు.సీపీఎం మండల కమిటీ సభ్యుడు రాయి. రాజా మాట్లాడుతూ, సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే ఎంపీడీవో కార్యాలయం మరియు పంచాయితీ కార్యాలయాన్ని ముట్టడి చేయనున్నట్లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు విప్పర్ల. పెద్ద వెంకటేశ్వర్లు, మిరియాల. మోహన్ రావు, ఎస్.కె నాగుల మీరా, అబ్దుల్ రహిమాన్, బాధితులు వన్నాల. అలవల్, మహమ్మద్. మున్ని, పద్మ, తులసి తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలి బతుకమ్మ సంబరాలు





ఖమ్మం, (జనం సాక్షి): ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఎంగిలి బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఉపాధ్యాయు నిల చేత బతుకమ్మ తయారు చేయించి ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి బతుకమ్మ పండుగ అంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది పూలు. ఎందుకంటే బతుకమ్మ కోసం తీరొక్క పూలు తీసుకొచ్చి, అందంగా బతుకమ్మను పేరుస్తుంటారు. అయితే బతుకమ్మ పేర్చే టప్పుడు తప్పనిసరిగా కొన్నిరకాల పూలు మాత్రం ఉంటాయి.అందులో తంగేడు పువ్వు, గునుగు పువ్వు, సీతమ్మవారి పువ్వు ఈ మూడు లేకుండా చాలా వరకు బతుకమ్మను పేర్చరు. అయితే వీటిలో గునుగు పువ్వు మాత్రం కంపల్సరీ ఉంటుంది. ఈ పువ్వుతో బతకమ్మను పేర్చడం వలన బతుకమ్మ అందంగా రావడమే కాకుండా, చూడటానికి కూడా చాలా బాగా కనిపిస్తుంది అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అమ్మవారికి నైవేద్యంగా పితృ పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుక జరుపుకుంటారు. ఈ రోజున చాలా మంది తమ పెద్దలను, పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి, ఆ తర్వాత భోజనం చేసి బతుకమ్మను తయారు చేస్తారు. ఈ ఎంగిలి పూల బతుకమ్మ రోజున గౌరీ దేవి కి సమర్పించే నైవేద్యం ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ నైవేద్యంలో నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి, తులసి ఆకులు, వక్కలు వంటివి నైవేద్యంగా గౌరీ దేవి అమ్మవారికి సమర్పిస్తారు. బతుకమ్మ ఆటపాటలు పూర్తయిన తర్వాత ఆ ప్రసాదాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. ఇలా తొలి రోజు బతుకమ్మ పండుగ ముగుస్తుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయునిలు బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ పాటలు పాడుతూ చక్కని నృత్యాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఊరికెళ్తున్నరా "ఇల్లు జర భద్రం"

### మండల ప్రజలకు పలు సూచనలు సలహాలు

### బోనకల్ ఎస్ఐ వెంకన్న

తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యతగా పోలీసులు తెలిపిన సూచనలను పాటించాలని కోరారు.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది అన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇస్తే వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు . ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు అన్నారు.

మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకొని ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది అన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి అనీ మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలిఅనీ,ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్ లో ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు అన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది అన్నారు. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. డయల్ 100కు కాల్ చేయాలన్నారు. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న తెలిపారు.



# భద్రాచలం వేదికగా ఎస్.పి బాలసుబ్రమణ్యం సంగీత లహరి

**భద్రాచలం సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణంలో గుప్త ఫంక్షన్ హాల్ లో స్వర్గీయ ఎస్.పి బాలసుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ నటరాజ్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సంగీత లహరి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగీత ప్రియులు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్, భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరు అయ్యారు. ముందుగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి సంగీత కళాకారులు వారి మధురమైన గానంతో కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు అందరిని వారి గాత్రంతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జస్టిస్ భీమపాక నగేష్ మాట్లాడుతూ.. ఎన్నో వేల పాటలు తన గాత్రంతో పాడి తెలుగువాడి ఖ్యాతిని ముందుకు నడిపించిన ఎస్పీ బాలసుబ్రమణ్యం స్మృతిలో ఈ కార్యక్రమాన్ని భద్రాచలం పుణ్యక్షేత్రం, నేను పుట్టిన గ్రామంలో నిర్వహించడం నాకు చాలా ఆనందంగా ఉందని, వచ్చే సంవత్సరం కూడా ఇంతకంటే ఘనంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకుందామని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం వల్ల మంచి కళాకారులను వెలికి తీసే అవకాశం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నటరాజ్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ ఈవెంట్స్ వారిని, వారికి సహకరించిన వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సంగీత లహరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని కార్యక్రమ నిర్వాహకులు నటరాజ్ ఎంటర్టైన్మెంట్స్ %డ% ఈవెంట్స్ బృందం వారు అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పట్టణ ప్రముఖులు, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి, ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం, పట్టణ ప్రముఖులు, లైన్స్ క్లబ్ మెంబర్, సిపిఎం నాయకులు ధనకొండ రాఘవయ్య, డా. విజయరావు, డా. ఉదయ్, బూర్గంపహాడ్ మాజీ జెడ్పిటీ కామిరెడ్డి శ్రీలత, మండల ప్రముఖులు తాళ్లూరి శ్రీహరి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, గౌతమ్ రెడ్డి, సుధాకర్ రాగం, పట్టణ ప్రముఖులు, గాయని గాయకులు, సంగీత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వీరనారి ఐలమ్మ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలి

### రజక వృత్తిదారుల సంఘం

**రామన్నపేట, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** సెప్టెంబర్ 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలలో మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రజక వృత్తిదారుల సంఘం నాయకులు తెలిపారు. మండల అధ్యక్షుడు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆవనగంటి స్వామి, మండల గౌరవ అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ గొప్పతనం నేటి తరానికి తెలిసే విధంగా ప్రతి గ్రామంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో రజక సొసైటీ కమిటీలను నిర్మాణం చేసుకొని హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొన్న ఉప్పలయ్య, అక్కెనపల్లి లింగయ్య, నడిగిటి పాండు, నడికోటి రమేష్, యాదయ్య అక్కెనపల్లి, ఆవనగంటి రవి, దావనూరి మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేనివి

రామన్నపేట, సెప్టెంబర్ 21 (జనంసాక్షి): చేనేత కార్మికుల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేనివని కే.ఎల్.బి.టి వ్యవస్థాపక అధ్యక్షులు పున్న రమేష్ కొనియాడారు. ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు వెల్లంకి చేనేత సహకార సంఘం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పున్న రమేష్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం 1952లో ఆప్కోను స్థాపించారని, ఇతర వృత్తుల వారిని కూడా సహకార రంగ పరిధిలోకి తెచ్చి ఎంతో మేలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కే,ఎల్,బి,టి అధ్యక్షులు కొంగర్ గోవర్ధన్, ఉపాధ్యక్షులు ఐటి పాముల పెద్దులు,కార్యదర్శి వనం పురుషోత్తం ,కార్యవర్గ సభ్యులు కొంగరి జానయ్య, మిరియాల సత్తయ్య, మిరియాల నరేష్, పున్న వెంకటేష్, రావిటి రమేష్ చేనేత సహకార సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఏపూరి సత్యనారాయణ, గంజి భాస్కర్,రుద్ర వెంకటేష్, శ్రీశంభులింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ వనం సత్తయ్య, వెల్లంకి పద్మశాలి సంఘం కొంగర నిరంజన్, పున్న వెంకటేశం, రావిటి సతీష్, గంజి రంగయ్య తదితరులు ఉన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లాను కొండ లక్ష్మణ్ బాపూజీ జిల్లాగా ప్రకటించాలి

### బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు

**భువనగిరి, సెప్టెంబర్ 21(జనంసాక్షి)** గొట్టిపాముల బాబురావు బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి గార్లు మాట్లాడుతూ....కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీ (27 సెప్టెంబర్ 1915 - 21 సెప్టెంబర్ 2012) తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఓ మహనీయ నాయకుడు. ఆయనను ప్రజలు "తెలంగాణ జాతిపిత" అని గౌరవంగా పిలుస్తారు అని ప్రసంగిస్తూ జననం: 27 సెప్టెంబర్ 1915, వరంగల్ జిల్లా, వంగపల్లి గ్రామం.చిన్ననాటి నుంచే సామాజిక న్యాయం,సమానత్వం, రైతుల సమస్యలపై ఆసక్తి కనబరిచారు. స్వాతంత్ర్యోద్యమంలో సైతం పాల్గొని జైలు శిక్షను అనుభవించారు. రాజకీయ జీవితం స్వాతంత్ర్యం తరువాత కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లో ప్రవేశించారు. తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం గళమెత్తి, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారు. 1952లో జరిగిన ముల్కీ అగిటేషన్ (ఉద్యోగాలపై స్థానికుల హక్కుల కోసం పోరాటం)లో ప్రముఖ పాత్ర పోషించారు.1969లో జరిగిన మొదటి తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ మంత్రిత్వాన్ని వదిలి తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొన్న మొదటి మంత్రి అయ్యారు.అనంతరం వివిధ రాజకీయ పార్టీలలో ఉన్నా, ఆయన ఏకైక లక్ష్యం తెలంగాణ రాష్ట్రం సాధించడమే. తెలంగాణ రైతాంగ సమస్యలపై ఎన్నోసార్లు ఉద్యమాలు చేశారు.పేదల విద్య కోసం పని చేశారు. మహిళల అభ్యున్నతికి కృషి చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జీవితాంతం పోరాడారు.21 సెప్టెంబర్ 2012న హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన మరణానికి కొన్ని నెలల తర్వాతే తెలంగాణ రాష్ట్రం దిశగా రాజకీయ పరిణామాలు వేగంగా జరిగాయి.ఆయనను తెలంగాణ ప్రజలు "తెలంగాణ తాత"గా స్మరిస్తారు.నిజమైన తెలంగాణ ఉద్యమ ప్రేరణదాతల్లో ఒకరుగా చరిత్రలో నిలిచారు. ఈ స్థానిక మహాత్మ



జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాటూరి అశోక్ చాలా కిష్టయ్య మిర్యాల శ్రీనివాస్ కొత్త బాలరాజు మెరుగు మదన్మోహన్ గడిల ప్రభాకర్ పద్మశాలి సంఘం పట్టణ కార్యదర్శి మొదలగు వారు పాల్గొన్నారు..



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 21(జనంసాక్షి)** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు తో స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన గోరుకంటి శ్రీనివాస్ కీ 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మునుగోడు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య సింగిల్ విండో మాజీ చైర్మన్ చెన్న గోని అంజయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్ కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడిగే ఆనంద్ గౌడ్ మాజీ కౌన్సిలర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రం మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు



**మర్రిగూడ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** మర్రిగూడ మండలం కుదాబక్షిపల్లి గ్రామంలో సీనియర్ కామ్రేడ్ అయితగోని రామచంద్రం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ అయితగొని రామచంద్రం మరణం కమ్యూనిస్టు పార్టీకి , కుదాబక్షపల్లి గ్రామ శాఖకు తీరని లోటు అని, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, కరుడుగట్టిన కమ్యూనిస్టు వాదిగా ఆయన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. కామ్రేడ్ అయితగోని రామచంద్రం పార్థివ దేహానికి నివాళులర్పించిన వారిలో బూడిద సురేష్ , ఎరుకల నిరంజన్, జక్కల అంజయ్య, ఇస్కిల్లా మహేందర్ కుదాబక్షపల్లి గ్రామ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య, ఎరుకల యాదయ్య, కొండ్రెడ్డి గిరి, ఎరిజాల మహేందర్, మాజీ ఎంపిటిసి బలరాం, యాట యాదగిరి, గుంటోజు రమేష్, శిరసాల రామలింగం, బొమ్మర గోని హనుమంతు, ఊరు పక్క గిరీష్, అయిత గోని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

- తీరొక్క పూలతో బతుకమ్మ ముస్తాబు
- బతుకమ్మ పాటలతో పోరెత్తిన గ్రామాలు
- ఉత్సాహంగా పాల్గొన్న యువతులు. మహిళలు




**తుంగతుర్తి సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆదివారం సాయంత్రం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు. గునుగు. బంతి. పట్నంబంతి. పట్టుకుచ్చు. తామర పువ్వు. గుమ్మడి. గన్నేరు. పువ్వులతో బతుకమ్మలను వివిధ రంగులతోఅద్ది బతుకమ్మలను అందంగా అలంకరించారు తుంగతుర్తి మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల్లో మహిళలు చెరువుల వద్ద చేరి బతుకమ్మలను పూజించి ,ఒక్కేసి కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములయే చందమామ,.చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ.అందాల బొమ్మ దొరికేనమ్మ ఈ వాడలోన అంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు యువతులు వృద్ధులు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. గ్రామాలలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది. వివిధ రకాల పూలు సైతం ధరలు పెరిగిన వాటిని లెక్కచేయకుండా మహిళలు పువ్వులను కొనుగోలు చేశారు. ఎంగిలిపూలు బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను సమీప చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో అధికారులు చెరువుల వద్ద విద్యుత్ సౌకర్యం తో పాటు మైదానాలనుచదును చేసి పరిసరాలను శుభ్రం చేశారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
పట్టణ,మండల పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలోని కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ 72 మందికి మంజూరైన చెక్కులను ఎమ్మార్వో సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ,పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, పాల్వాయి కృష్ణమూర్తి, జానలదిన్న గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, రామకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్, వాసవి వనిత లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
పట్టణంలోని వాసవి క్లబ్, వాసవి వనిత లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించామని వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, వాసవి క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమావాస్య సంవత్సరంలో వచ్చు అన్ని అమావాస్యల కన్నా అతిపెద్దది దీన్నే పెద్దల అమావాస్య అని కూడా అంటారు. (మహాలయపక్షాలు, పితృపక్షాలు) ఈ అమావాస్యనాడు అన్నదానం చేస్తే తమ పెద్దలకు అందుతుంది అని ఒక నానుడి. దాతల సహకారంతో హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర సూపర్ మార్కెట్ ఎదుట 600 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ లెజెండ్ ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక హరీష్, వెంకటేశ్వర్లు, చీదెళ్ళ గోపాలరావు, సుశీల, పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, ఓరుగంటి నరసింహారావు, దాస నాగేశ్వరావు, బూరుగు శ్రీనివాసరావు, ఉప్పలంచు సతీష్, స్వామి, గోపి, మాసెట్టి చిరంజీవి, వెచ్చ మాధవ్, అత్తలూరు నరసరావు, జూలకంటి శ్రీనివాస రావు, చేపూరి లక్ష్మణరావు, చేపూరి నరసింహా రావు, కనమర్లపూడి మురళి, గుడిపాటి ప్రవీణ్ , కరాలపాటి



నరేందర్, దోర్నాల దయాకర్, రఘు, గీత, ఆనంద్, చల్లా నిత్యశ్రీ, కరాలపాటి ఈశ్వరమ్మ, సోమిశెట్టి స్రవంతి, సురేష్, ఆకుల రాము, తమన సుజాత, అపర్ణ, రాజేశ్వరి, స్వాతి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ముజీబుద్దిన్ మృతి పట్ల పలువురి సంతాపం



**కనగల్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**
నల్లగొండ ఎంపీడీవో కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ముజీబుద్దిన్ అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ముజీబు గతంలో కనగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి అందరి మన్నలను పొందాడు. ఆయన మృతి చెందిన వార్తను తెలుసుకున్న కనగల్లు మండల మాజీ సర్పంచులు ముజీబ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్పు సంతాపాన్ని ప్రకటించారు . జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ కన్వీనర్ పగిడిమర్రి మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి, కనగల్ మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, చిన్న మాదారం మాజీ సర్పంచ్ దేప నరేందర్ రెడ్డి, తేల కంటి గూడెం మాజీ సర్పంచ్ బోగరి రాంబాబు, బాబా సాహెబ్ గూడెం మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి రమణారెడ్డి, ఎండి ఫారూఖ్, చర్ల గౌరారం ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డి సైదులు, కనగల్లు మండల వివిధ గ్రామాలలో వీధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**కనగల్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి)**



తెలంగాణ సాంస్కృతికి, సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగని జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి అన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి చిన్న, పెద్ద తేడా లేకుండా బతుకమ్మ చుట్టూచప్పట్లతో పాటలు పాడుకుంటూ పండుగను నిర్వహించుకోవడం సంతోష దాయకమని ఈ సందర్భంగా మహిళ సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమాల కొండ

## తాటికొండ సీతయ్య మాజీ ఎంపీపీ



**తుంగతుర్తి సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక ఉద్యమాల కొండా అని తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకుల్లో ఒకరిని తుంగతుర్తి మాజీ ఎంపీపీ టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్. పులుసు యాదగిరి. తునికి సాయిలు. వెంకటనారాయణ. గోపగాని వెంకన్న. గ్రామ నాయకులు. కొల్లూరి మహేందర్. అకారపు భాస్కర్ పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హరిద్రా కనకదుర్గాదేవిగా అమ్మవారు

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయమును విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆదివారం అమ్మవారిని హరిద్రా కనకదుర్గాదేవిగా( పసుపు అలంకరణతో) ఆలయ ప్రధాన పూజారి నరిగిరి నాదుని నరసింహా చార్యులు సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు విశేషంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రాత్రి వేదమూర్తులు ఆంజనేయ ఉపాసకులు బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి భక్తుల సౌకర్యార్థం ఆలయ పాలకమండలి విస్తృత ఏర్పాట్లు చేసింది. తదుపరి తీర్థప్రసాద వినియోగం జరిగింది.

## బొమ్ము పూలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి

**హాలియా సెప్టెంబర్ 21 జనంసాక్షి**



హాలియా పట్టణం అనుముల నందు బొమ్ము పూలమ్మ గారు ఇటీవల మరణించటం జరిగింది. ఈరోజు వారి నివాసంలో బొమ్ము పూలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన మాజీ మంత్రి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అదేవిధంగా అనుముల గ్రామంలో కుందూరు భరత్ రెడ్డి గారు ఇటీవల మరణించడం జరిగింది. ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ, కుందూరు వెంకటరెడ్డి,గౌని రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు, జూపల్లి శ్రీను, వాసులు సేటు, dr పాండు నాయక్, గోర్ల ఈదయ్య మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు

**కోదాడ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేని ఆనాటి రోజులను స్నేహితులు గుర్తుచేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సందడిగా గడిపారు. మఠంపల్లి వివేక వర్ధిని పాఠశాలలో 1976-1977 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సందడిగా గడిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యతోపాటు నైతిక విలువలకు కట్టుబడి ఉంటేనే జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకొని ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణతోనే తాము ఉద్యోగాలు సాధించి వివిధ రంగాల్లో స్థిరపడ్డామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని సైదేశ్వరరావు, తాటికొండ కృష్ణారెడ్డి, కోటిరెడ్డి,తీగల చంద్రశేఖర్ రెడ్డి, తిప్పన వెంకటరెడ్డి, మధుసూదన్ రావు,సుధాకర్ రెడ్డి, వేణుగోపాలరావు, క్లైమేన్స్, పుష్ప,దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.



# జాతర నిర్వహణపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



కారేపల్లి, సెప్టెంబర్(జనంసాక్షి): సింగరేణ మండలం ఉసిరికాయలపల్లిలో విజయదశమిని పురస్కరించుకుని నిర్వహించే కోట మైసమ్మ జాతర ఏర్పాట్లపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ ఆదివారం సమీక్ష నిర్వహించారు. కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు కావలసిన అన్ని రకాల సదుపాయ, సౌకర్యాలను దేవాదాయ శాఖ కల్పించాలని ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు జాతరకు తరలిరానున్న భక్తులకు, జాతరలో కల్పించే సదుపాయాలపై వివరించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెప్పులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కోట మైసమ్మ తల్లి దేవాలయ, పర్స ట్రస్ట్ చైర్మన్ పర్స పట్టాభి రామారావు, మండల తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంపీఓ రవీంద్ర ప్రసాద్,దేవాదాయ శాఖ ఈవో కొండ కింది వేణుగోపాలచార్యులు, సిఐ తిరుపతిరెడ్డి,ఎస్సై బైరు గోపి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల,ఐకెపి ఏపియం పిడమర్తి వెంకటేశ్వరరావు,ఆర్ఐ సుభాదేవి,మండల వైద్యాధికారి బి. సురేష్,ట్రాన్స్కో ఏఈ సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తన జీవితాంతం బడుగు బలహీన వర్గాలకి సేవ చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ



నేరేడుచర్ల (జనంసాక్షి) : ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు,మాజీ మంత్రివర్యులు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా హుజూర్ నగర్, నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ,నేరేడుచర్ల మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ,బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు పాల్గొని వారు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తన 13వ ఏటనే గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న స్వతంత్ర సమరయోధుడు,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపిన స్వతంత్ర సమరయోధుడు, లాయర్ వృత్తి ద్వారా చాకలి ఐలమ్మ, రావినారాయణరెడ్డి ,మొదలగు ఎంతోమంది నాయకులను జైలు నుంచి విడిపించిన వ్యక్తి,1969 తొలి దశ ఉద్యమంలో రాష్ట్ర మంత్రిగా ఉంటూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి, ఎంతోమంది రాజీనామాను విరమింపచేయాలని చూసిన నిర్విర్ధంగా తోసిపుచ్చిన నికార్సైన వ్యక్తి, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన 96 ఎట గడ్డకట్టే చలిలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసిన ధీశాలి,తన (జలదృశ్యం) ఇంటిని టిఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన వ్యక్తి,తన చివరి శ్వాస వరకు తెలంగాణ ఏర్పాటు కొరకు పరితపించిన వ్యక్తి, తెలంగాణ కొరకు ఎన్ని రకాల ప్రయత్నాలు చేయాలో అన్ని రకాల ప్రయత్నాలు చేసిన నాయకుడు తన జీవితాంతం బడుగు బలహీన వర్గాలకి సేవ చేసిన వ్యక్తి, మంత్రిగా,డిప్యూటీ స్పీకర్ గా నిజాయితీతో చిత్తశుద్ధితో నిస్వార్థంగా సేవ చేసిన నాయకుడు, నికార్సుగా ఉన్న వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు,బీసీ సంఘం నాయకులు సుందరయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, జనసేన నాయకులు సరికొప్పుల నాగేశ్వరరావు,చామకూరి వీరయ్య గౌడ్,కొమ్రరాజు లక్ష్మయ్య,బుడిగ చంద్రయ్య గౌడ్, కొమ్రరాజు వెంకట్,కాలం నాగయ్య, పద్మశాలి సంఘం నాయకులు చెరుకుపల్లి నరసింహ,రెబ్బ రమేష్,చిలువేరు సోమశేఖర్, గూడూరు చంద్రయ్య,చిట్టిపోలు ఉపేందర్, ఏలే శివ, కొండ బాలకృష్ణ,ఎర్రమాద పెద్దసైదులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



హాలియా సెప్టెంబర్ 21 (జనంసాక్షి) కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణమని పద్మశాలి సంఘం అధ్యక్షులు కూడా ఆంజనేయులు అన్నారు ఆదివారం రోజు బాపూజీ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు హాయ్ సేవను కొనియాడారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్, చెరుకుపల్లి ముత్యాలు, కొంగరి శ్రీను, గడ్డం కృష్ణ, గడ్డం శ్రీను, ముసని యాదగిరి, గద్దె నాగరాజు, పొదల కృష్ణ, మంగయ్య, కుకుడాల నరేష్, సంతోష్, గుజ్జరి నవీన్, అయిటిపాముల శ్రీను, కుకుడాల వెంకటేశ్వర్లు, నామని ఆనంద్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో దుర్గామాత ఉత్సవాలు.



కనగల్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) ధర్వేశిపురం (పార్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో దుర్గామాత ఉత్సవాలు నిర్వహించ బడతాయని ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ కార్య నిర్వాహణాధికారి అంబటి నాగిరెడ్డిలు తెలిపారు. నేటి నుంచి ప్రారంభమయ్యే దుర్గామాత ఉత్సవాలు అక్టోబర్ రెండు వరకు(11 రోజులు) రోజుకు ఒక అవతారంతో అమ్మవారినిఆలయ అర్చకులు అలంకరించగా భక్తులకు దివ్య దర్శన భాగ్యం కల్పించనున్నట్లు గా ఏర్పాట్లు చేశారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం తేవాలి

## ప్రభుత్వ హామీలు అమలు చేయాలి

## వ్యకాస వైరా డివిజన్ అధ్యక్షకార్యదర్శులు



కారేపల్లి, (జనంసాక్షి): దేశాభివృద్ధిలో కీలక రంగమైన వ్యవసాయ రంగంలోని కార్మికులకు సమగ్ర చట్టం లేక నష్టపోతున్నారని వారికి చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ అధ్యక్షకార్యదర్శులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. వైరా డివిజన్ నూతన కమిటీ ని శనివారం కారేపల్లిలో జరిగిన మహాసభలలో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి కఋష్ణ, కొండబయిన నాగేశ్వరరావు లతో పాటు మరో 23 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. దీనికి సంబంధించి మహాసభ వివరాలను ఆదివారం వారు వివరించారు. వ్యవసాయ రంగంలో అధునిక పరికరాలు వినియోగంతో కూలీలకు పని తగ్గిపోయిందన్నారు. పేదలకు పనులు కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉన్న ఉపాధీ హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నంలో నిధులు కేటాయింపు తగ్గిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వానికి పెద్దల లాభాలపై ఉన్న ప్రేమ, పేదల జీవితాలకు ఆధారమైన ఉపాధీ కల్పనపై లేదన్నారు. పేదల పోడు సాగుపై పారెస్టు నిర్భాందాలతో పాటు చేతికి వచ్చిన పంటల ధ్వంసానికి దిగటం విచారకరమన్నారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ, కార్పోరేషన్‌లలో వీలిన గ్రామాల ప్రజలకు ఉపాధీ దూరమైందన్నారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధీ హామీని విస్తరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కేంద్రం పేదల జన్‌ధన్ ఖాతాలలో పైకం జమచేయాలని, రాష్ట్రం ప్రభుత్వం పేదలకు రూ. 12 వేలు మంజూరు చేయాలన్నారు. పేదల సమస్యలపై వ్యకాస పోరాటా పంధానురూపొందించే క్రమంలో మహాసభలు ఉత్సహ భరితంగా జరిగాయన్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్, కార్యదర్శి యనమనగండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): భాద్రప్రద మాసం అమావాస్య నుంచి ప్రారంభమయ్యే బతుకమ్మ సంబురాలను తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారు. ప్రకృతితో మమేకమై ఈ పండగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. వివిధ రంగుల పువ్వులను బతుకమ్మగా పేర్చి మహిళలంతా ఒక చోటకు చేరి ఆటపాటలతో సందడి చేస్తారు. ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రకరకాల పువ్వులతో తొలి రోజున పేర్చే బతుకమ్మని ఎంగిలిపూల బతుకమ్మగా పిలుస్తారు. ఇలా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో సూర్యాపేటలో బతుకమ్మ సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.



# ప్రజా ప్రభుత్వం పాలనలో కేజీబీవీ వర్కర్స్ జీవితాల్లో వెలుగులు నింపాలి

- కస్తూరిబా కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 30,000 ఇవ్వాలని డిమాండ్స్
- సెప్టెంబర్ 22న చలో హైదరాబాద్ ఎస్పీడి సభకు జయప్రదం చేయండి
- సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తాం
- తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు జ్యోతి పిలుపు



**కామేపల్లి,సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** కామేపల్లి మండల పాత లింగాల కేజీబీవీ పాఠశాల లోపనిచేస్తున్న వర్కర్స్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం అధ్యక్షురాలు జ్యోతి తెలిపారు.తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ అసోసియేషన్ (టి యు సి ఐ)ఆధ్వర్యంలో మండలం పరిధిలోని పాత లింగాల గ్రామపంచాయతీ యందు ఉన్న కస్తూరిబా కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లను ఉద్దేశించి జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్,ఆ సంఘ అధ్యక్షులు జ్యోతి ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ చలో హైదరాబాద్ రాజధాని లో జరుగు సభ పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరిస్తూ జరగనున్న సెప్టెంబర్ 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం ఒత్తిడి తగ్గించాలని,చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులు తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పిలుపునిచ్చారు చలో హైదరాబాద్ లో జరుగు కార్యక్రమానికి రాష్ట్రంలో నాలుమూలల నుండి ప్రతి ఒక్క కార్మిక వర్కర్లందరూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 475 కేజీబీవీ పాఠశాలలు ఉన్న వేలాదిమంది వర్కర్లు,నాన్ టీచింగ్ వారికి పని అదనంగా కేటాయిస్తూ ఒత్తిడికి గురి చేస్తూనారు విద్యార్థిని విద్యా భివృద్ధికి దోహదపడుతున్న వర్కర్ల నిత్యవసర వస్తువులకు అనుకూలంగా వర్కర్స్ కు చాలు చాలని జీతాలతో సతమత అవుతున్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కేజీబీవీ వర్కర్స్ జీవితాల్లో వెలుగులు నింపవలసిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని వారు అన్నారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వైఫల్యం చెందిందని ప్రభుత్వం పై నమ్మకం కోల్పోతున్నామని. ధ్రుపరమైన బతుకులు బ్రతుకుతూ ప్రభుత్వం మాతో ఎట్టి చాకిరి చేపిస్తుందని కనీస వేతనాలకు నోచుకోకుండా ఉన్నారని వారు పేర్కొన్నారు.వర్కర్లకు పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం వర్కర్లతో పనిచేయించు కుంటున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేజీబీవీ కస్తూర్బా పాఠశాల వర్కర్స్ ల యూనియన్ నాయకులతో చర్చ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. చట్టపరమైన అంశాలతో సుప్రీంకోర్టు2016 సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పించిన ఆదేశాలు ఉన్నప్పటికీ ఒకపక్క ప్రభుత్వ హాస్టల్లో పర్మినెంట్ వర్కర్లకు వేలాది రూపాయలు జీతాలు చెల్లిస్తుతు ఇస్తూ ఉన్నారని అదే పనికి అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్లకు రోజుకు 12 గంటలు నుండి 14 గంటలు పని చేస్తున్న వీరికి మాత్రం జీతం 9750 రూపాయలు ఇవ్వడం ఏమిటని ప్రభుత్వాన్ని పరిశీలించారు. తక్కువ జీతంతో పని చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తగునా అని వారు విమర్శ చేస్తూ ఈ ప్రభుత్వాన్ని కోరుతూ ప్రశ్నించారు.అందుకే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్,చిన్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ పాలకవర్గ వర్కర్లను చిన్నచూపు చూస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వాలకు వ్యతి రేకంగా ఒక బలమైన పోరాటాలు, ఉద్యమాలు ద్వారా మాత్రమే తమ ఉద్యమాలు పోరాటం ద్వారా హక్కులను తమ జీవితాలను మెరుగు పరిచే విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించేందుకు వర్కర్లు ముక్తకంఠంతో ముందుకు రావాలని తమ హక్కుల కోసం చేస్తున్న ఉద్యమాలకు అందరూ సంఘీభావం సంఘటితంగా కలిసి రావాలని.తమ మద్దతు ఇవ్వాలని తమ జీవితాలను వెలుగులోకి తీసుకురావాలని ఆ సంఘం బాధ్యురాలు జ్యోతి ప్రభుత్వానికి కోరారు ఆ సంఘం పిలుపునిస్తూ ఈనెల సెప్టెంబర్ 22న చలో ఎస్పిడి కార్యక్రమాన్నికి జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లు నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ జ్యోతి ఏఎన్ఎం నాగేంద్ర కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి అనిత సునీత ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.










## సరిహద్దుల్లో చెక్ పోస్ట్‌ల ఏర్పాటు

**బోనకల్ ,సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో బోనకల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పొదిల వెంకన్న ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చే ఇసుక మాఫియాను నిరోధించటానికి తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలైన బోనకల్ మండలంలోని చొప్పకట్లపాలెం, మోటమర్రి, వత్సవాయి మెయిన్ రోడ్డు , గోవిందాపురం ఏ లో చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగింది.ఇసుక, మట్టి అక్రమంగా రవాణా చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 04 చెక్ పోస్టులలో సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తారని ఎస్ఐ పొదిలి వెంకన్న అన్నారు.

## పలువురి పరామర్శించిన ఎమ్మెల్యే



**హాలియా సెప్టెంబర్ 21 జనం సాక్షి** బాధితులను పరామర్శించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి గారు ఈరోజు కొట్టాల గ్రామం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోసంగి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించి అన్ని విధాల పార్టీ ఆదుకుంటా న్నారు. నాయుడుపాలెం గ్రామంలో మోతిలాల్ మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు, పార్టీ అన్ని విధాల ఆదుకుంటామని మనోధైర్యం నింపినారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకునూరు నారాయణ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి రావుల రాంబాబు, మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కిరణ్, రిక్కల సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సర్దార్ నాయక్, దుండిగల నరసింహ, బొమ్మిశెట్టి అమరయ్య, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



## ధారావత్ రాంజ్య మృతికి నివాళులు

**కారేపల్లి, సెప్టెంబర్(జనంసాక్షి):** గుండెపోటుతో అకాల మరణం చెందిన మాణిక్యారం గుడితండ గ్రామానికి చెందిన దారావత్ రాంజ్యా సంస్మరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు హాజరై రాంజ్యా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కొత్తూరు రామారావు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కరపటి సీతారాములు, ధారావత్ వస్యా, మాజీ ఎంపీటీసీ వజ్జా రామారావు, మాజీ సర్పంచులు ధారావత్ కిషన్, భూక్య సైదా, డీసీసీబీ మాజీ డైరక్టర్ ధారావత్ బద్దులాల్, టిఆర్ఎస్ నాయకులు దారావత్ వికాస్, గ్రామ పెద్దలు భూక్య హర్దు నాయక్, శ్రీను, యాలాద్రి, బాలు, వీరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి

**మణుగూరు, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** తెలంగాణ తొలి దశ ఉద్యమము చేపట్టిన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం మణుగూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణ తొలి దశ ఉద్యమము చేపట్టిన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిలో చేరి ఆ మంత్రి పదవినే తెలంగాణ కోసం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చివరి దశలో తెలంగాణ కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. నేటి యువత ఆయన ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి నరసింహారావు, సిరిపురం కోటేశ్వరరావు, ఎర్రం రత్నాకర్, తాటి సత్యనారాయణ, గోదారి రాజేశ్వరరావు, కొరివి బసవయ్య, వెన్నం సత్యనారాయణ, పోలూరి కృష్ణయ్య ,కూచనా మల్లేష్, గంగిశెట్టి శ్రీనివాస్, జాగరపు కనకయ్య, ఆమంచి ప్రసాద్, దాసరి అనిల్ కుమార్, పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.



# మహమ్మద్ ప్రవక్త బోధనలు నేటి సమాజానికవసరం

## సీరతున్నబి కార్యక్రమంలో బి. సీతాలక్ష్మి




**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక బసప్ప క్యాంపులోజమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం అధ్యక్షురాలు రుబినా ఆధ్వర్యంలో సిరతున్నభి జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా కమిటీ జిల్లా అధ్యక్షురాలు బి సీతాలక్ష్మి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు నేటి సమాజంలో చాలా అవసరమని, ఆచరణ యోగ్యమైనవన్నారు. నేటి సమాజంలో సినిమాల ద్వారా మొబైల్ ఫోన్ల ద్వారా నేరాలు అశ్లీలత రోజుకు పిచ్చి పిచ్చి గా పెరుగుతున్నాయని దాన్ని రూపుమాపటానికి ప్రవక్త బోధనలు పాటించి అమలు పరచడం మార్గమని తెలిపారు. ప్రవక్త జీవితం ప్రతి మానవునికి ఆదర్శప్రాయమని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న జమాతే ఇస్లామీ హింద్ వారికి మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపల్ గీతా జ్యోతి అభినందనలు తెలిపారు. మహిళలందరూ సామాజిక స్పృహతో బయటికి వచ్చి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. జమాతే ఇస్లామీ సెంట్రల్ కమిటీ సభ్యురాలు డాక్టర్ ఆయేషా మాట్లాడుతూ అజ్ఞానంతో, అరకొర జ్ఞానంతో ఊగిసలాడుతున్న నేటి ఆధునిక తరానికి జ్ఞానకాంతులతో సన్మార్గం చూపిన యోధుడు ఈ లోకం వీడి దాదాపు 1450 ఏళ్లకు పైగా అవుతున్నా ఆ మహనీయుని బోధనలు ఇప్పటికీ మనవద్ద సురక్షితంగా ఉన్నాయంటే ఆ మహనీయుని విశిష్టత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. నేటి ఆధునిక పరిస్థితుల నేపథ్యంలో ముహమ్మద్ ప్రవక్త బోధనలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వ కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్ లీలావతి, సభ్యురాలు బి సరోజినీ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సఫూరా, షహనాష్, జమతే ఇస్లామీ హింద్ సారపాక కార్యకర్తలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ



**ఖమ్మం, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** 'ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్కజాములాయే చందమామ.. పువ్వులను దైవంగా పూజించే బతుకమ్మ సంబురాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నం. భాద్రప్రద అమావాస్య అంటే మహాలయ అమావాస్య నుంచి మొదలవుతాయి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా జానపద గీతాలతో ఆడుతూ పాడుతూ జరుపుకునే ఈ పండగ నేటి నుంచి మొదలవుతున్నాయి. ఈ నేపథ్యంలో బతుకమ్మ సంబురాల్లో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు ఖమ్మం జి ఆర్ ఆర్ శ్రీనివాసం గేటెడ్ కమ్యూనిటీ వాసులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు ఉపవాసం ఉండి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి ఆడగా, పాటలతో ఆలయాలు, వీధులన్నీ మార్మోగాయి.

# రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**కోదాడ, సెప్టెంబర్ 21( జనంసాక్షి):** కోదాడ పట్టణంలో ఈనెల 25, 26న జరిగే ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువకులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వైద్యరంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వైద్యరంగంలో, మెడికల్ మాఫియాలో జరుగుతున్న దోపిడిని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే పేద ప్రజలను వైద్యం పేరుతో పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగం, వైద్యం, గంజాయి, డ్రగ్స్, యువకుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహించే క్రమంలో రాజకీయంగా మరిన్ని విషయాలు తెలుసుకోవడం కోసం రాజకీయ శిక్షణ తరగతులు కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణం పని విధానం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత చరిత్ర, మతం ఫాసిజం, నిరుద్యోగ సమస్య మన కర్తవ్యం అనే అంశాలపై క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# అకాల వర్షాలకు భారీగా నష్టపోయిన రైతు

**ఆళ్లపల్లి మండలంలో మొక్కజొన్న సేను వర్షాలకు కింద పడటంతో రైతులుకు కన్నీళ్లు మిగిలాయి**

**ప్రభత్వం ఆదుకోవాలి**

**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 21(జనంసాక్షి)**



నిన్న పడ్డ భారీ వర్షానికి మండలంలో మొక్క జొన్న చేనులు కింద పడటంతో వ్యవసాయ రైతు లకు భారీగా నష్టం ఏర్పడి పెట్టుబడి పెట్టిన పంట చేతుకు రాకుండా కన్నీళ్లే మిగిలాయని వ్యవసాయ పంటకు తెచ్చిన అప్పు కట్టుకునేది ఎలా అని చంద్రాపురం గ్రామానికి చెందిన గొగ్గల శ్రీనివాస్ ఆవేదనకు గురయ్యారు తక్షణమే ప్రభుత్వం మా రైతులను ఆదుకోవాలని రైతులు మొరపెట్టుకుంటున్నారు.

# అంగరంగ వైభవంగా మొదలైన బతుకమ్మ వేడుకలు

- తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు
- గౌరమ్మను కొలిచి ఆడుతూ పాడుతూ నృత్యాలు చేసిన మహిళలు






**మణుగూరు, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** ఒక్కొసి పువ్వేసి చందమామ ఒక్క జామలాయే చందమామ అంటూ ఆదివారం సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, తామర పువ్వు, టేకు,బొడ్డు మల్లె ,మందార గుమ్మడి పువ్వులతో గౌరమ్మను పెట్టి బతుకమ్మలను తీరొక్క పువ్వులతో పేర్చిఅందంగా అలంకరించారు. మణుగూరు పట్టణ కేంద్రంలోని పలు కాలనీల్లో మహిళలు ఒకచోట చేరి 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. మణుగూరులోని సుందరయ్య నగర్ , బాలాజీ నగర్, అశోక్ నగర్, భగత్ సింగ్ నగర్,శివలింగా పురం, పి వి కాలనీ, చుట్టు పక్కల గ్రామాల్లో బతుకమ్మ ఆడారు. పట్టణ కేంద్రంలోని నాయుడు కుంటలో, సమితి సింగారం చెరువు గట్టు మీద బతుకమ్మను ఆడారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

అనంతరం మహిళలు పెసర పప్పులో చక్కెర కలిపిన ప్రసాదం పంచి పెట్టి వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మ నాయుడు కుంటలో మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ అధికారులు,గ్రామ పంచాయతీ అధికారులు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ వేడుకల్లో మణుగూరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకలకు పుర ప్రముఖులు, మహిళలు యువతి యువకు, చిన్నారులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

# సీతారామ నీటితో రెండు వేల ఎకరాలు సస్యశ్యామలం : ఎమ్మెల్యే కి వినతి

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సీతారామ ప్రాజెక్ట్ నీటితో సస్యశ్యామలం చేయాలని బూర్గంపహాడ్ మండల రైతులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రాన్ని ఆదివారం అందజేశారు. సీతారామ ప్రాజెక్టు నుంచి పెదవాగుకు నీళ్లు మళ్లించడం వల్ల, రామాపురం, ముసలమడుగు, సారపాక, రెడ్డిపాలెం తదితర గ్రామాలలో సుమారు రెండు వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. దీనివల్ల వర్షాధారంతో సంబంధం లేకుండా, ఈ ప్రాంత ప్రజలు రెండు పంటలు పండించుకోవచ్చని చెప్పారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం సీతారామ ప్రాజెక్ట్ డి ఈ, ఏఈ తో ఫోన్లో మాట్లాడి వెంటనే దానికి సంబంధించిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు. దానికి స్పందించిన రైతులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు



(లడ్డ) మాట్లాడుతూ వెళ్లిన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కార దిశగా అడుగులు వేసిన ఎమ్మెల్యే పాయం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సాగునీరు అందించడం వల్ల, బూర్గంపాడు మండల రైతుల గుండెల్లో చిరస్థాయిగా పాయం వెంకటేశ్వర్లు నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాదే వెంకటేశ్వర్ రెడ్డి, ఎడమ కంటి రోసి రెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కాటం వెంకటరామిరెడ్డి, గల్లా సైదేశ్వరరావు, మదమంచి మాధవరావు, తంగళ్ళ ముత్తయ్య, పాయం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయుడికి పరామర్శ..

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల నమస్తే తెలంగాణ విలేకరి మందపాటి వెంకటరెడ్డిని భద్రాద్రి జిల్లా స్టాపర్ కాగితపు వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా కుడికాలు(పోలియో కాలు) తొడ వద్ద ఎముక విరిగింది. శస్త్ర చికిత్స అనంతరం సారపాకలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా తోటి విలేకరులతో కలిసి పరామర్శించారు. అసలే కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ఈ రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మరింత కుంగ తీసింది. అనంతరం వెంకటరెడ్డి కుటుంబానికి జిల్లాలోని కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గంలోని నమస్తే తెలంగాణ విలేకరుల నుంచి కొంత మొత్తం(రూ. 15వేలు) సేకరించి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు వీరు నాయక్, బండారి మహేష్ పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నేరేడుచర్ల (జనంసాక్షి)

మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ కి చెందిన ఇంజమూరి చంద్రయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసి మత్స్యశాఖ అధ్యక్షులు యామిని వీరయ్య అధ్యక్షతన మత్స్యశాఖ సభ్యులు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి,సంతాపం వ్యక్తం చేసి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ రెడపంగ నాగయ్య, నందిపాటి నరసింహ, కాసాని సైదులు, ఇంజమూరు సైదులు,ఇంజమూర్ శ్రీను, వడ్డె గాని సైదులు మృతుని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# లంకపల్లి రజక వృత్తి దారుల నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**పెనుబల్లి, సెప్టెంబర్ 21(జనంసాక్షి )**

పెనుబల్లి మండలం లంకపల్లి రజక వృత్తిదారుల సమావేశం ఆదివారం జరిగింది, ఈ సందర్భంగాసమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది,కమిటీ అధ్యక్షులుగా సురటి కృష్ణ, ఉపాధ్యక్షులుగా గోనెల రామారావు, కోశాధికారిగా గోనెల వేణు, సెక్రటరీగా మంచినీల వెంకటేశ్వరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, కార్యక్రమంలో పెనుబల్లి మండల రజక వృత్తిదారుల అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వర్ రావు, మండల నాయకులు భోగి మోహన్, భోగి మోహన్ రావు, లంకపల్లి రజక వృత్తిదారులు సమావేశంలో పాల్గొన్నారు.



# పాము కాటేసి రైతు మృతి

**పాలేరు సెప్టెంబరు (21) జనంసాక్షి**

పాము కాటేసి రైతు మృతి చెందిన ఘటన తిరుమలాయ పాలెం మండలం పైనంపెల్లి. గ్రామంలో చోటు చేసుకోవడం జరిగింది ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల సమయంలో రైతు బొమ్మనపల్లి వీరయ్య తండ్రిలేటు చంద్రయ్య.(52) తాను కౌలుకు తీసుకొన్న పత్తిచే లో గొర్రు తోలు తుండగా రాళ్ళు గుట్ట వద్ద గొర్రు తగిలి రాయి పక్కకు వెళ్లగా రాయి క్రింద వున్న పెంజర పాము రెండు సార్లు కాటువేయగా అప్రమత్తమై ఆ పామును చంపి ఊరిలోకి. వచ్చి కుటుంబం సభ్యులకు చెప్పి చికిత్స కోసం ఖమ్మం వస్తుండగా మార్గ మద్యంలోనే పోయాడని ఖమ్మం హాస్పిటల్ వర్గాలు చెప్పాయని కుటుంబం సభ్యులు తెలిపారు. మృతునికి భార్య వివాహిత కూతురు కొడుకు ఉన్నారు.

# పేదల పెన్నిధి “మా డిప్యూటీ సీఎం”

**పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్ కాంగ్రెస్ నాయకులు “పైడిపల్లి”**

**బోనకల్, 21 సెప్టెంబర్ ,(జనంసాక్షి):** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆదివారం పంపిణీ చేశారు. బోనకల్ స్థానిక ఉన్నత పాఠశాల సమీపంలోని ఓ కూడలిలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 5 గురు లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. అనంతరం మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మరియు గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి లు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో యేటా సీఎం సహాయ నిధి



ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. మండలంలో ఇటీవల 22 లక్షల ఆర్థిక సహాయాన్ని పలు గ్రామాల పేదలకు అందించమని చెప్పారు. బోనకల్ మండల కేంద్రములో 2.53 లక్షల ఆర్థిక సహాయం అందినది అని, పలు లబ్దిదారుల వివరాలు తెలిపారు. మరీదు పద్మ - 12,500 బాలు పాపయ్య- 25,000 ఆత్మకూరీ లక్ష్మీదేవి - 50,000 షేక్ నూర్జహాన్ - 20,000 మరీదు ధనలక్ష్మి - 32,500 బాధావత్ సాంబశివరావు - 27,500 లింగం నాగమణి - 60,000 షేక్ మస్తాన్ బీ - 25,000 ఇలా పలు లబ్దిదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో అందించామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పేదల పెన్నిధి అని, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, సైదా నాయక్, బీపీ నాయక్, మరీదు శ్రీనివాసరావు, యార్లగడ్డ కృష్ణయ్య,పోటు వెంకటేశ్వర్లు, మోర్ల మహేశ్వరరావు, బానొత్ జ్వాల, గుగులోత్ వేణు, భూక్యా బాలకృష్ణ, మంద హైమవతి, జయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బోనకల్ ,సెప్టెంబర్ 21, (జనంసాక్షి ):**

బోనకల్ మండలం గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం శ్రీనివాసరావుఅనారోగ్య సమస్యతో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నందున వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి సిఫార్సుతో సుమారు 40,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందజేయటం జరిగినది. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని తెలిపారు .ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి రెవిన్యూ గృహ నిర్మాణ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మద్దినేని స్వర్ణకుమారి , కొప్పుల చంద్రశేఖర్ , టెలికాం డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మంచిని ఓర్వలేకనే విషపు ప్రచారం



### అబద్ధపు ప్రచారముతో అవస్థలు పడుతున్న బిజెపి

### అవినీతిని నిరూపిస్తే రాజకీయ సన్యాసం కాషాయం నాయకులకు సవాల్ విసిరిన కాంగ్రెస్ శ్రేణులు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**
పువ్వుకు కాయకు తేడా తెలియని కాషాయం వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తూ అబద్దాన్ని నిజం చేసేందుకు పడుతున్న అవస్థలను చూసి నవ్వొస్తుందని మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జానారెడ్డి పై బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగ వర్షిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడలో రైల్వే స్టేషన్ నుండి వ్యాగన్లతో యూరియాను నాగార్జునసాగర్ కు అక్రమంగా తరలించారని తప్పుడు మాటలతో తెలియని తనముతో బిజెపి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. అసలు నాగార్జున సాగర్కు రైల్వే ట్రాక్ ఉందా అని అడిగారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ యూరియాను అక్రమంగా తరలించారని చెప్పడంలో వారు నైతికంగా ఎంత మేరకు పతనమయ్యారో తెలుస్తుందన్నారు. గత పది ఏళ్లుగా సామాజిక సేవే తన జీవిత లక్ష్యంగా పనిచేస్తూ వస్తున్న బి ఎల్ ఆర్ తనకున్న కొద్దిపాటి సంపాదన సైతం సమాజ సేవకే ఖర్చు పెడుతున్న విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. బి ఎల్ ఆర్ యూరియాను అక్రమంగా తరలిస్తారంటే నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అబద్దానికే విలువనిస్తూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని, వారి బాగోతం త్వరలోనే రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలు తెలుసుకుంటారన్నారు. లేని అబద్ధాన్ని నిజంగా సృష్టించేందుకు వారు పడుతున్న పాట్లను చూస్తే ప్రతి ఒక్కరూ నవ్వుకుంటున్నారని అన్నారు. బి ఎల్ ఆర్ ను రైతుల నుండి దూరం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని అందులో భాగంగా రైతులను భయభ్రాంతులకు గురి చేసి తమ పబ్బం గడుపుకోవాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఖబర్దార్ నాగ వర్షిత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తున్న బిఎల్ఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే మరోసారి సహించేది లేదని హెచ్చరించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, బెజ్జం సాయి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి బీ ఆర్ ఎస్ తోపాటు బిజెపి పార్టీలు ఓర్వలేక చెడు ప్రచారం చేస్తున్నాయన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్క యూరియా బస్తా పక్కదోవ పట్టిన లేదా అవినీతికి పాల్పడినట్లు తెలిసిన తమ కాంగ్రెస్ పార్టీ క్షమాపణలు చెప్పడం తో పాటు రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమని బిజెపి నాయకత్వానికి వారు సవాల్ విసిరారు. అవినీతిని నిరూపించకపోతే బిజెపి పార్టీ ఏం చేస్తుందో తెలపాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిమర్రి నరసింహారావు, గుండు నరేందర్ గౌడ్, చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, ఆజార్, రమేష్ నాయక్, గంధం రామకృష్ణ, జానకిరామ్ రెడ్డి, సికిందర్ తదితరులు ఉన్నారు.



## నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన ధీరుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

### ఘనంగా నివాళులర్పించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 21(జనంసాక్షి)**
నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శంకర్ నాయక్ లు అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి పురస్కరించుకొని మిర్యాలగూడ లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు అధ్యక్షులు రత్నపురం బలరాం

భువనగిరి, సెప్టెంబర్రో 21(జనం సాక్షి )
భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సంబరాలు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ ఈరోజు దేశ ప్రధాన మోడీ దేశ ప్రజల ఉద్దేశించి మాట్లాడిన సందర్భంగా రేపటినుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు ఇప్పటివరకు దేశంలో వివిధ ప్రాంతాల్లో వివిధ రాష్ట్రాల్లో ఉన్నటువంటి టాక్స్ లను జిఎస్టి కిందికి 2014లో తీసుకొచ్చి అందులో సామాన్యులకు అవసరమైనటువంటి వాటి పైన ఉన్న వివిధ పన్నులను మారుస్తూ గతంలో నాలుగు స్లాబుల్గా ఉన్నటువంటి టాక్స్ విధానాన్ని కేవలం రెండు స్లాబుల్గా మారుస్తూ అవి అందరికీ కూడా ఉపయోగకరంగా ఉండే విధంగా సామాన్య ప్రజలకు అవసరమైనటువంటి ఇన్సూరెన్స్ ల పైన గాని టూ వీలర్ ఫోర్ వీలర్ ఫ్రిడ్జ్ టీవీ మిగతా నిత్యవసరాల పైన టాక్స్ ని తగ్గించడం ద్వారా దేశ ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా నిర్ణయం తీసుకున్నందుకు భారతీయ జనతా పార్టీ పట్టణ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ తరపున మోడీ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, యాట వెంకట్, ఎర్రవెల్లి నాగరాజు, మల్లికార్జున్, ఉషా కిరణ్, తుమ్మల నాగేష్, దాసరి స్వామి,ముత్యాల సాయి, సన్నీ,దుర్గ, సాయి,కోటి సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## జలాల్ పూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడుగా గుండ్ల మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా ఏదుల శ్రీధర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** మండలంలోనిజలాల్ పూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశం నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా గుండ్ల మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా ఏదుల శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బైరు శివాజీ, సహాయ కార్యదర్శిగా మహంకాళి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా కొండపల్లి జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులుగా బైరు రామచంద్రం,సయ్యద్ గాలిబ్ సాబ్, మహంకాళి రాములు, జిలకపల్లి నరసింహారెడ్డి లను ఎన్నుకున్నారు. నూతన యువజన గ్రామ శాఖ అధ్యక్షుడిగా పిట్ట ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బైరు హరి, ప్రధాన కార్యదర్శి బండ బాలకృష్ణారెడ్డి, ఎండి గౌస్ పాషా ల ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా కేసారం శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పాలకుర్లా ఆగయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా మహంకాళి బుగ్గయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, జిలకపల్లి దర్శన్ రెడ్డి, నక్కశ్రీనివాస్ రెడ్డి, ,కేసారం నరేందర్ రెడ్డి, గడ్డం నవీన్, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, కేసారం సురేందర్ రెడ్డి, పాలకూరల ఉపేందర్, గుండ్ల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

**వేములపల్లి సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**
రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లంచాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇల్లు ముట్టడి కార్యక్రమం పిలుపుమేరకు ఆదివారం తెల్లవారుజామున వేములపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వేములపల్లి గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో ప్రజా ఉద్యమాలను పోలీసుల సహకారంతో అణచి వేయాలనుకోవడం అవివేకమే అవుతుందన్నారు. మంత్రి ఇంటి ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న ప్రజా నాయకులను నిర్వహించడం అన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వేములపల్లి మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దైద జాన్సన్, శెట్టిపాలెం మాజీ ఎంపిటిసి మజ్జిగపు సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ గుర్తింపు సాధించిన విజ్ఞాన్ యూనివర్సిటీ అధ్యాపకులు

### అభినందించిన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య





**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 20(జనం సాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకులు అంతర్జాతీయ గుర్తింపును సాధించారు. అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఉన్న ప్రసిద్ధ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో, డాక్టర్ ఎండీ రహమాన్ (మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం) వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌ల జాబితాలో చోటు సంపాదించారని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేలో, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఆగస్ట్ 2025 వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ సైంటిస్ట్‌ల డేటాను విశ్లేషించిందని. 44 సైన్స్ ఫీల్డ్స్, 174 సబ్‌ఫీల్డ్స్‌లో శాస్త్రవేత్తల సామర్థ్యాన్ని, వారి ప్రచురిత రీసర్చ్ పేపర్ల ఆధారంగా గ్రేడ్ చేసి ఫలితాలను విడుదల చేసిందని, డాక్టర్ ఎండీ రహమాన్ అన్ని రీసర్చ్ పేపర్లను పరిగణలోకి తీసుకుని ఈ గౌరవం పొందారని డాక్టర్ ఎండీ రహమాన్ తోపాటు, వడ్లమూడి విజ్ఞాన్ క్యాంపస్‌లోని వివిధ విభాగాల అధ్యాపకులు కూడా వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో గుర్తింపుపొందారని తెలిపారు. వీరిలో ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే. చంద్రశేఖర్ (బయోటెక్నాలజీ విభాగం), డాక్టర్ రుద్రపాల్ మిథున్ (ఫార్మసీ విభాగం), డాక్టర్ జోత్స్నాదేవి బోడపాటి (అడ్వాన్స్డ్ సిఎస్సి విభాగం), ప్రొఫెసర్ టీ. సుబ్బయ్య (కెమికల్ విభాగం) ఉన్నారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రొఫెసర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ రహమాన్, ఇతర అధ్యాపకులు తమ శ్రద్ధ, పరిశోధన సామర్థ్యంతో విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తారని, దేశానికి మన్ననలైన ప్రతిభ అని పేర్కొన్నారు. విద్యాసంస్థ ఈ గౌరవాన్ని మరో దశాబ్దాల పరిశోధన, విద్యా ప్రమాణాల ప్రతీకగా భావిస్తూ, అంతర్జాతీయ దిశలో మరిన్ని విజ్ఞాన ప్రాజెక్ట్‌లను చేపట్టేందుకు కట్టుబడుతున్నట్లు తెలిపారు.